## క్లుప్తంగా

### సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే


సీఎంతో డాక్టర్ కుడుదుల నగేష్

భువనగిరిటౌన్ : ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ సోమవారం అసెంబ్లీలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ


బాధితులను పరామర్శిస్తున్న మహేందర్‌రెడ్డి

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఇటీవల మృతిచెందిన పలు కుటుంబాలను టెస్కాబ్ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన సామ దేశమ్మ, ఎండీ జమాల్, క్యాసగల్ల నర్సయ్య, సంపంగి నరసింహ్మ కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో బీస భిక్షపతి, నాయిని రామచంద్రారెడ్డి, బీస కృష్ణంరాజు గౌడ్, ఎర్ర మల్లేష్, పోలెపల్లి జ్యోతిలక్ష్మీస్వామి, కాసుల లవణ్‌రెడ్డి, గొర్ల రాజు, సైరెడ్డి నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరిటౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మన వార్డుకు మన చైర్మన్, డయల్ యువర్ చైర్మన్ కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల మేరకు పలు పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. భువనగిరి పట్టణంలోని అన్ని వార్డులకు సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు రూ. 20.00 లక్షలు, జనరల్ ఫండ్ నిధులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాజీయ రహమాన్, కై రంకొండ వేంకటేష్, ఖాజా అజీముద్దీన్, సలావుద్దీన్ ఉన్నారు.

### కార్యదర్శులకు ఘనంగా వీడ్కోలు


లక్ష్మాపురం పంచాయతీ కార్యదర్శికి వీడ్కోలు పలుకుతున్న గ్రామస్తులు

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం, నీర్నెముల పంచాయతీ కార్యదర్శులుగా పనిచేసిన పి.రమేష్, ఎదుగాని ఉపేందర్‌లకు గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్‌లు ఉప్పు ప్రకాష్, బత్తుల క్రిష్ణగౌడ్, గోర్ల నరేష్, మెండె అండాలు, కల్మెర భవానీ, చిల్లర లింగమ్మ, నీల మహేశ్వరి పాల్గొన్నారు.

### బ్లడ్ బ్యాంక్‌కు స్థలం కేటాయించాలని వినతి


వినతి పత్రం ఇస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

మోత్కూరు : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయం, రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సోమవారం హైదరాబాద్ అసెంబ్లీలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చాంబర్‌లో జిల్లా రెడ్‌క్రాస్ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వారి వెంట రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ అదనపు కలెక్టర్ మహేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకట్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

### కరపత్రం ఆవిష్కరణ

ఆలేరు రూరల్ : భువనగిరిలో వచ్చే నెల 10, 11 తేదీల్లో జరిగే విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం ఆలేరులోని శిక్షణ తరగతుల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎండి జైనుద్దీన్, ఎస్కే లతీఫ్, అజ్మత్, మతీన్ ఖలీల్ పాల్గొన్నారు.

# కమ్మేసిన గుర్రపు డెక్క


రాఘవాపురం గ్రామ సమీపంలో బునాదిగాని కాల్వలో పెరుకుపోయిన గుర్రపుడెక్క

- బునాదిగాని, బొల్లెపల్లి కాల్వల్లో పేరుకుపోయిన ఆకు
- దిగువ రైతులకు అందని సాగునీరు
- మరమ్మతులకు నోచని కాల్వలు

బీబీనగర్: మండల పరిధిలోని బునాదిగాని, బొల్లెపల్లి కాల్వల్లో అడుగడుగునా గుర్రపు డెక్క ఆకు పెరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది. దీంతో రైతులకు సాఫీగా సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. కాల్వలకు మరమ్మతులు చేయకపోవడంతో దీనికి తోడు ప్రతి యేటా వర్షాల పడినప్పుడల్లా తరుచూ కట్టలు తెగి పంట పోలాలు నీట మునుగుతున్నాయి. కాల్వల్లో నీటి ప్రవాహం పెరిగినప్పుడల్లా కాల్వలకు గండ్లు పడే ప్రమాదం పొంచి ఉన్న సంబధింత అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

**నీరు కనిపించకుండా..**

ప్రధానంగా బునాదిగాని కాల్వలో అడుగడుగునా సాగు నీరు కనిపించకుండా గుర్రుపు డెక్క ఆకు పెరుకుపోయింది. అలాగే బొల్లెపల్లి కాల్వలో సైతం అదే పరిస్థితి నెలకొంది. దీంతో దిగువన ఉన్న రైతులకు సరిపడా పంట పొలాలకు నీరు అందని పరిస్థితి నెలకొంది.

**పది గ్రామాలకు అనుసంధానంగా..**

బునాదిగాని కాల్వ మక్తా అనంతారం, వెంకిర్యాల, పడమటిసోమారం, రాఘవాపురం, లక్ష్మిదేవిగూడెం, బ్రహ్మణపల్లి, యర్రబెల్లితండా, ముగ్దుంపల్లి, గొల్లగూడెం, రావిపహాడ్ గ్రామాల గుండా వెళ్తుంది. ఈ కాల్వ కింద 15వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. రైతులు బునాదిగాని కాల్వ పైనే రైతులు ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. అలాగే రాఘవాపురం చెరువు నుంచి మొదలయ్యే బొల్లెపల్లి కాల్వ లక్ష్మీదేవిగూడెం, బ్రాహ్మణపల్లి, రాముని గుండ్లతండా, గుర్రాలదండి, చిన్నపలుగుతండా, రావిపహాడ్‌ల మీదుగా ఉంది. ఈకాల్వ సైతం ఇరువైపులా కట్టలు బలహీనంగా ఉండడం, ఆకు పెరుకుపోవడంతో సమస్యగా మారింది.

**నిధులు కేటాయించాలి**



బునాదిగాని కాల్వలో గుర్రపుడెక్క ఆకు పెరుకపోవడంతో రైతులకు సాఫీగా సాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కాల్వ కట్టలు బలహీనంగా ఉండడంతో వర్షాలు భారీగా వచ్చినప్పుడు గండ్లు పతుతున్నాయి. కాల్వల మరమ్మతులకు నిధులు కేటాయించాలి.

– గోరకంటి బాలచందర్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు

## అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా కండువాలు కప్పిన అనంతరం మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కురుమ సంఘం అధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వర్లు, సుగూరు వీరసోమయ్య, అశోక్, ప్రశాంత్, అంబోజు కనకయ్య ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, ముద్దసాని సిద్దులు, బత్తిని ఉప్పలయ్య, ఎండి యూసుఫ్ పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆందోళన



ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న శానిటేషన్ కార్మికులు

భువనగిరి : పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి సోమవారం జిల్లా కేంద్ర ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మద్దతు తెలిపి మాట్లాడారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్, పేషెంట్ కేర్ కార్మికులకు 3 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. 2022 నుంచి జీఓ నంబర్ 60ప్రకారం కార్మికులు వేతనాలు అందుకుంటున్నరని కానీ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో మాత్రం అమలు చేయడం లేదన్నారు. అనంతరం ఆస్పత్రి ఏఓ మసూద్, టీవీటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రతినిధి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ చర్చలు నిర్వహించారు. కార్మికుల వేతనం నెలకు రూ. 10,500 వేతనం పెంచడంతో పాటు పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శామల శోభన్‌బాబు, సామల భాస్కర్, కార్మికులు మేడబోయిన లక్ష్మి, గుండు వాణి, జేరిపోతుల కమలమ్మ, ఇస్తారమ్మ, సులోచన, నర్సింహ, సోమనర్సయ్య, కృష్ణ, సుగుణ, కృష్ణవేణి,లావణ్య, లలిత, భారతమ్మ, హేమలత, మహేందర్, స్వప్న, బాలరాజ్, నాగరాణి,లలిత, విజలయలక్ష్మి, రేణుక, శేఖర్, కిషోర్ పాల్గొన్నారు.

## సబ్‌కోర్టును ప్రారంభించాలని అఖిలపక్షం వినతి


సమావేశానికి హాజరైన అఖిలపక్షం నాయకులు

రామన్నపేట : రామన్నపేటకు మంజూరైన సీనియర్ సివిల్‌జడ్జి కోర్టును వెంటనే ప్రారంభించాలని అఖిలపక్షం నాయకులు కోరారు. సబ్ కోర్టును వెంటనే ప్రారంభించాలని కోరుతూ సోమవారం మండలకేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో జెల్లెల పెంటయ్య అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. పాతతాలుకా, నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రోజుల్లో రామన్నపేటకు కోర్టు మంజూరైందని, కేసుల సంఖ్య పెరగడంతో అదనపు కోర్టును మంజూరు చేశారని తెలిపారు. మోత్కూరు, అడ్డగూడూరు, వలిగొండ, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, పోచంపల్లి మండలాలకు సమదూరంలో కేంద్రంగా ఉన్నటువంటి రామన్నపేటకు మంజూరైన కోర్టును ఇతర ప్రాంతాలని తరలించాలని కోరడం సమంజసం కాదన్నారు. రామన్నపేట అభివృద్ధికి సంబంధించిన అవకాశాలను చేజార్చుకోవడానికి సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. సమావేశంలో మేక అశోక్‌రెడ్డి, తిరుగుడు మల్లికార్జున్, పల్లపు దుర్గయ్య, పోచబోయిన మల్లేశం, ఎండీ జమీరొద్దిన్, నకిరేకంటి నరేందర్, శివరాత్రి సమ్మయ్య, మీర్జా ఫజల్‌బేగ్, బందెల రాములు, సాల్వేరు అశోక్, కమ్మంపాటి శ్రీనివాస్, కందుల హన్మంత్, బి.బాలరాజు, గాదె నరేందర్ న్యాయవాదులు పి.జగతయ్య, ఎం.వెంకట్‌రెడ్డి, కె.శ్రీనివాస్, కల్లూరి నాగేష్, పోచబోయిన మల్లేశం పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ అనిల్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పాతగుట్ట ఆలయ పరిధిలో రూ.2.50లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు కౌన్సిలర్ దండబోయిన అనిల్ యాదవ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అనిల్ యాదవ్ మాట్లాడుతూ పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి నిత్యం భక్తులు వస్తున్న నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో పాల పరుశరాం ఇంటి నుంచి పాతగుట్ట కమాన్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శాగంటి సత్తయ్య, పాండురాజు శ్రీను, పాండురాజు ఉప్పలయ్య, పాల పరుశరాం, వెంకటేష్, మత్స్యగిరి, మధు, సదానందం తదితరులున్నారు.

## ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి


సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తానని ప్రజలకు చేసిన వాగ్దానం తుంగలో తొక్కిందన్నారు. ఎన్నిక ముందు ప్రజలకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిన నేటికీ ఊసే ఎత్తడం లేదన్నారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయకుంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చొడబోయిన కనకయ్య స్వామి, ప్రవీణ్, లింగం, జానమ్మ, తెడ్డు ఆంజనేయులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**జిల్లా చైర్మన్‌గా ఉదయ్‌కిరణ్**

మోటకొండూర్: నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్‌గా మోటకొండూర్ మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన సుదగాని ఉదయ్‌కిరణ్‌గౌడ్ నియమితులయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం.వి.ఎల్ నాగేశ్వర్‌రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నల్లమాస శ్రీకాంత్ గౌడ్‌లు నియామక పత్రం అందించారు.

**సీపీఎం నాయకుడికి నివాళి**

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూర్ గ్రామానికి చెందిన సీపీఎం నాయకులు మల్లయ్య గౌడ్ 15వ వర్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు మంగ నర్సింహులు, బబ్బూరి పోశెట్టి, భీమగాని రాములు, బీమగాని మాధవి, పత్తి నర్సింహులు, జోగు యాదగిరి, జోగు శ్రీనివాస్, భీమగాని మల్లయ్య ఉన్నారు.

**పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో పూజలు**

భువనగిరి : పట్టణంలోని పచ్చట కట్ట సోమేశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని అలంకరించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు భక్తులు ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాలేరు లక్ష్మణ్, సభ్యులు నాగరాజు, కొల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

**'చలో హైదరాబాద్'కు అనుమతి ఇవ్వాలి**

ఆత్మకూరు(ఎం): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న తలపెట్టిన చలో హైదరాబాద్‌కు వెళ్లడానికి పంచాయతీ కార్మికులకు అనుమతి ఇవ్వాలంటూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కూరెల్ల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి ఇంద్రపెల్లి జ్ఞానేశ్వర్ ఎంపీడీఓ నిరంజన్‌వలీకి సోమవారం వినతి పత్రం అందచేశారు.

**తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలి**

రాజాపేట : మండంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలన్న తీర్మానాన్ని ఈ అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని టీఆర్ఎస్ గ్రామ శాఖ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఇచ్చిన హామీమేరకు రఘునాథపురాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం ఆ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షుడు కొండం రాజు, కటుకం స్వామి, కటుకం వెంకటేశ్, నల్ల అశోక్, సోమయ్య, నాగభూషణం, రాములు, కొమురయ్య పాల్గొన్నారు.

**'చలో ఢిల్లీ' కరపత్రాల ఆవిష్కరణ**

మోత్కూరు : ఏబీసీడీ వర్గీకరణ సాధనకు వచ్చే నెల 9న చేపట్టనున్న చలోఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరులోఆవిష్కరించారు. కార్యక్రమంలో కూరెళ్ల రమేష్, కొంపల్లి భాస్కర్, శ్రీను, కూరెల్ల చిన్న పాల్గొన్నారు.

**మృతురాలి కుటుంబానికి పరామర్శ**

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పోతాయిగడ్డ ప్రాంతానికి చెందిన దేశపాక బాలమ్మ సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆ కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కె.నాగార్జున్‌రెడ్డి, శ్రీనివాస్, మరాఠి అంజయ్య, ఎడ్ల రాము, సోమనర్సయ్య పాల్గొన్నారు.

**పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం**

రాజాపేట : పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించినపార్టీ నిర్మాణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యాదాద్రి భువనగిరి జిల్లాకు ఒరగింది ఏమీలేదన్నారు. అర్హులైన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం వెంకటనే ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, నాయకులు రచ్చ నర్సింహులు, ఆకుల బాలనర్సయ్య, గొల్లూరి రాములు, ఉప్పల్‌రెడ్డి, నంద భిక్షపతి పాల్గొన్నారు.

## శివాలయంలో పూజలు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండ స్వయం శంభులింగేశ్వర దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జల, క్షీరా అభిషేకాలు నిర్వహించినారు. అనంతరం రాచప్ప సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో శరత్‌చంద్ర, బద్దుల కృష్ణకుమార్, కేశట్టి ధశరథ, రాజురెడ్డి, కమల్, ఉన్నారు.

## కనులపండువగా శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణం


కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి


పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి తదితరులు

భూదాన్‌పోచంపల్లి : మండల పరిధి దేశ్‌ముఖిలోని శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమిరాంభిక దేవిల కల్యాణ మహోత్సవాన్ని సోమవారం కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలను ధరింపజేసి మంగళవాయిద్యాలతో కల్యాణాన్ని జరిపించారు. ఉదయం జమదగ్ని, మునిరాజ్ కల్యాణం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గం స్వప్ననరేష్, మాజీ ఎంపీటీసీ చిల్లర జంగయ్య, మాధురి మశ్చేందర్, గుండ్ల రాజుయాదవ్, దేవాలయకమిటీ చైర్మన్ దుర్గం వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జక్కల శంకర్‌యాదవ్, మండల ప్రధానకార్యదర్శి తోట శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం జిల్లా సభను విజయవంతం చేయాలి


గుండాలలో మాట్లాడుతున్న మద్దెపురం రాజు

గుండాల : వలిగొండలో మంగళవారం జరిగే సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు హాజరవుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకై భవిష్యత్తులో ప్రజా సమస్యల పోరాట కార్యాచరణ ప్రణాళికలు రచించేందుకు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎం.డి.ఖలీల్, బత్తిని భిక్షం తదితరులున్నారు.

## ఆయుర్వేద వైద్యులను గుర్తించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

యాదగిరిగుట్ట: ఆయుర్వేద వైద్యుల్ని గుర్తించాలని పారంపర్య వైద్య సంఘం అధ్యక్షుడు యాత్రి మహారుషి, ఉపాధ్యక్షుడు రామంచి శ్రీనివాస్, పల్లె సృజన అధినేత పోగుల గణేష్, రిటైర్డ్ ఆయుర్వేద అధికారి జకోటియా కోరారు. తెలంగాణ పారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో సోమవారం యాదగిరిగుట్టలో జరిగిన శిక్షణ శిబిరంలో వారు మాట్లాడారు. జీవ వైవిధ్యాన్ని కాపాడే మూలికలను వినియోగిస్తూ, వాటిని పెంచుతూ రక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రకృతి సైతం పరంపర వైద్యులు ఎంతో మేలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాటర్‌ఫిల్టర్ ప్రారంభం


వాటర్‌ఫిల్టర్ ద్వారా తాగునీటిని అందజేస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల, రాంలింగంపల్లి గ్రామాల్లో తాగునీటి వాటర్‌ఫిల్టర్ ప్లాంట్‌ను చెడిపోయి ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయించారు. కాగా సోమవారం వాటర్‌ఫిల్టర్‌ను ఫౌండేషన్ చైర్మన్ సామ మధుసూధన్‌రెడ్డి ప్రారంభించి ప్రజలకు తాగునీటిని సరఫరా చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, టింగిల్‌కార్ వెంకటేశం, పానుగంటి లింగస్వామి, బంటు గణేశ్ పాల్గొన్నారు.

## సినారెకు ఘన నివాళి


సినారెకు నివాళులర్పిస్తున్న సభ్యులు

మోత్కూరు : తెలంగాణ సాహిత్యాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఘనత సినారెకు దక్కిందని మోత్కూరు కళా భారతి సాహితీ వేదిక సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు అన్నారు. సినారె జయంతి సందర్భంగా శాఖా గ్రంథాలయంలో సోమవారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుమ్మడెల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు, జయశ్రీ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

వలిగొండ : మండలంలోని ఏదుళ్లగూడేనికి చెందిన పలువురు అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారు. వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిది నుంచి మంజూరైన చెక్కులను సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గూడూరు యాది రెడ్డి, ఏనుగు మధు, బోడపట్ల జాన్ రెడ్డి, ఏనుగు బాల్ రెడ్డి, బుర్ర రవి, జూకంటి వెంకటేశం, ఏనుగు దయాకర్ రెడ్డి, కాసుల బాలయ్య, బుర్ర శివకుమార్, గునిగంటి హరి గౌడ్, గునిగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన పోలేపల్లి నర్సయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన పైళ్ల శాలిని వెంకట్ రెడ్డి తన తల్లిదండ్రులు పైళ్ల సత్యనారాయణ రెడ్డిరమణమ్మ జ్ఞాపకార్థం సోమవారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేసారు.కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, చెరకు శివయ్య, తుమ్మల సత్యనారాయణరెడ్డి, వరకాంతం రాజేందర్ రెడ్డి, పోలేపల్లి స్వామి,ఈతాప రాములు, పగిడిమర్రి దాశరథ, మంచోజు పరిపూర్ణ చారి, ఇంజమూరి రమేష్, జహంగీర్,ఈతాప మల్లేశం పాల్గొన్నారు.

### ఎన్నికల హామీలు అమలు చేయాలి

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలును అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సంస్థాన్ నారాయణపురంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా డబ్బులు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు దోనూరి వీరారెడ్డి, బచ్చనగోని దేవందర్, భాస్కర్ నర్సింహ్మ, వంగరి రఘు, నందరగిరి జగత్‌కుమార్ తదితరలున్నారు.

### వివేకానందస్కూల్‌లో మెహందీ వేడుకలు


మెహందీ వేడుకలో పాల్గొన్న ఉపాధ్యాయులు

రామన్నపేట : మండలకేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో సోమవారం మెహందీ వేడుకలను నిర్వహించారు. ఆషాఢమాసంను పురష్కరించుకొని మహిళా ఉపాధ్యాయులు గోరింటాకు వేడుక జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు తిరుగుల మమత, అస్మా, అశ్విని, భార్గవి, సునీత, శాంతి, సుధారాణి, రజిత, నాగరాణి, నవ్య, అనిత, రాజేశ్వరి, సరిత, ధనలక్ష్మి, మమత, లావణ్య, సాహితీ, పావని, హరిత, పావని పాల్గొన్నారు.

## నల్లబెల్లి బలరాంకు ఘన నివాళి


సంస్మరణసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

చౌటుప్పల్ : ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పట్టణ కేంద్రానికి చెందిన యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు నల్లబెల్లి బలరాం సంస్మరణ సభ సోమవారం పట్టణ కేంద్రంలో జరిగింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు హాజరయ్యారు. బలరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య, ప్రధానకార్యదర్శి చావా రవి, నాయకులు మిర్యాల దామోదర్, కృష్ణమూర్తి, రాజశేఖర్ రెడ్డి, నాగమణి, యాకయ్య, ఆంజనేయులు, సైదులు, వెంకటేశం,అనిల్‌కుమార్,అంజయ్య, దోనూరి బుచ్చిరెడ్డి, గోవర్ధన్, మల్లారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు, పాల్గొన్నారు.